RNI NO: TELTEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం AKSHARA VEDAM TELUGU DAILY

సంచిక : 314 | సంపుటి : 02 | గురువారం 2-10-2025 | పేజీలు -8 | వెల: రూ. 05.00

**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాప్ రిపోర్టర్లు, జిల్లా ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును

ఎడిటర్ -పందిళ్ల రవీందర్ (9030653934)

తెలంగాణ స్టేట్ బ్యూరో పొన్నం ప్రసాద్ గౌడ్

9666992524



## కేంద్రప్రభుత్వ ఉద్యోగులక తీపివార్త

- 3శాతం డీఏ పెంపునకు కేబినేట్ ఆమోదం

న్యూఢిల్లీ

ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం శుభవార్త చెప్పింది. దీపావళి కానుకగా కరవు భత్యాన్ని 3 శాతం పెంచేందుకు కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఈ మేరకు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం వెల్లడించారు. ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ (ఆం)ను కేంద్రం సవరిస్తూ ఉంటుంది. పెరుగుతున్న నిత్యావసర ధరలకు పరిహారంగా ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ కరవు భత్యాన్ని అందజేస్తారు. 3శాతం పెంపు నిర్ణయంతో 55 శాతంగా ఉన్న డీఏ 58 శాతానికి చేరనుంది. 49 లక్షలమంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 69 లక్షల మంది పింఛనుదారులు లబ్ధి పొందనున్నారు. ఇదిలాఉంటే.. దసరా, దీపావళి సందర్భంగా రైల్వే ఉద్యోగులకు బోనస్ చెల్లించేందుకు కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. 78 రోజుల వేతనాన్ని 'ఉత్పాదకతతో ముడిపడిన బోనస్' (ఖబః) రూపంలో చెల్లించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో మొత్తం 10.91 లక్షల మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరనుంది. -మిగతా 2 లో

## పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో హింస

- పోలీస్ కాల్పుల్లో పదిమంది దుర్మరణం



2 లో

## నేషన్ ఫస్ట్ ఆర్ఎస్ఎస్ నినాదం

### దేశ సేవలో ఎప్పుడు ముందే

- ఆర్ఎస్ఎస్ ఒక సంస్థ కాదు.. ఒక నిర్మాణాత్మక శక్తి
- శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోదీ వెల్లడి

న్యూఢిల్లీ

భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా ఉన్న భారతదేశానికి చొరబాటుదారుల నుంచి ముప్పు పొంచి ఉందని ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. వీరి వల్ల అంతర్గత భద్రతతోపాటు మత సామరస్యం ఆపదలో పడే అవకాశం ఉందన్నారు. బుధవారం న్యూఢిల్లీలో బీఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.100 నాణెంతోపాటు పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేశారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ సేవలను ఈ సందర్భంగా ప్రశంసించారు. ఆర్ఎస్ఎస్ అనేది ఒక సంస్థ కాదని.. వ్యక్తిత్వ వికాసం ద్వారా దేశ నిర్మాణం కోసం పాటు పడే శక్తి అని అభివర్ణించారు. నేను అనే అహాన్ని వీడి.. -మిగతా 2 లో









నేడు విజయదశమి సందర్భంగా పత్రిక కార్యాలయానికి సెలవు. కావున రేపు (శుక్రవారం) పత్రిక వెలువడదు. పునర్దర్శనం శనివారం.



## నేడు మద్యం, మాంసం దుకాణాలు బంద్

- ఒకరోజు ముందే మద్యం దుకాణాల ముందు క్యూ

హైదరాబాద్,

తెలంగాణ రాష్ట్రంలోని నగరాలు, పట్టణాలు, పల్లెల్లో దసరా పండుగ శోభ సంతరించుకుంది. పండగ నిర్వహించుకునేందుకు నగరాలు, పట్టణాల నుంచి ప్రజలు సొంత ఊర్లకు చేరుకుంటున్నారు. అయితే ఈ ఏడాది దసరా పండుగగాంధీ జయంతి రోజే వచ్చింది. గాంధీ జయంతి రోజున మద్యం, మాంసం దుకాణాలను రాష్ట్ర ప్రభుత్వం మూసివేస్తుంది. దీంతో పండగ వేళ మద్యం ప్రియులకు షాక్ తగిలినట్లు అయ్యింది. అయితే ఈ సమస్యకు ముందే మేల్కొన్న జనం బుధవారమే మద్యం -మిగతా 2 లో



## మల్లికార్జున ఖర్గేకు అస్వస్థత

- ఆస్పత్రిలో చేరిక.. నిలకడగా ఆరోగ్యం

బెంగళూరు

కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే (83) స్వల్ప అస్వస్థతతో బెంగళూరులోని ఎంఎస్ రామయ్య ఆసుపత్రిలో బుధవారం చేరారు. ఆయన గుండెకు పేస్‌మేకర్ అమర్చాలని వైద్యులు సూచించారని ఖర్గే కుమారుడు ప్రియాంక్ ఖర్గే వెల్లడించారు. తన తండ్రి ఆరోగ్యం నిలకడగా ఉందని సామాజిక మాధ్యమం 'ఎక్స్' లో తెలిపారు. 'ఖర్గేకు జ్వరం, కాలు నొప్పి కారణంగా మంగళవారం నాడు ఆసుపత్రిలో చేర్చాం. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉంది. ఆందోళన పడాల్సిన పని లేదు. వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు' అని కాంగ్రెస్ నేత ఒకరు తెలిపారు. ఖర్గే ఇటీవల పాట్నాలో జరిగిన సీడబ్ల్యూసీలో పాల్గొన్నారు. మంగళవారం బెంగళూరులో పార్టీ కార్యక్రమాల్లో -మిగతా 2లో

## బీసీ హక్కుల కోసం బీఆర్ఎస్ ఉద్యమించాలి

- వచ్చేయేడు లక్షమందితో బతుకమ్మ నిర్వహిస్తా
- స్థానిక ఎన్నికలపై గందరగోళం తొగించాలి: కవిత



2 లో

## కేంద్ర కేబినేట్ కీలకనిర్ణయం

- 57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు నిర్ణయం
- ఏపీలో నాలుగు,తెలంగాణకు నాలుగు మంజూరు



న్యూఢిల్లీ,

ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా.. దేశవ్యాప్తంగా 57 నూతన కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో తెలంగాణకు నాలుగు, ఆంధ్రప్రదేశ్‌కు నాలుగు కేంద్రీయ విద్యాలయాలను మంజూరు చేసింది. వీటి నిర్మాణానికి కేంద్రం రూ.5,863 కోట్లు కేటాయించినట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్‌లో.. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మంగ సముద్రం, .కుప్పం మండలంలోని బైరుగానిప్లలె, .శ్రీకాకుళం జిల్లాలోని -మిగతా 2 లో

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

### 2028లో అధికారంలోకి వస్తాం



- బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధిలేని కాంగ్రెస్
- మీడియా సమావేశంలో బీజేపీ అధ్యక్షుడు రామ్

కరీంనగర్

కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలకు ఓట్లు అడిగే అర్హత లేదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడంతోపాటు 2028 లో తెలంగాణలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆయన చెప్పారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కేంద్రం రూ.40 వేల కోట్ల విలువైన ఎరువులను రాయితీపై ఇస్తుందని, ఎరువుల కొరతను అడ్డుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం.. కేంద్రంపై నెట్టడం సరికాదన్నారు. బీసీ రిజర్వేషన్లకు -మిగతా 2లో



## జూబ్లీహిల్స్ ఎన్నికపై సీఎం రేవంత్ కసరత్తు

- సీఎంతో మంత్రులు, పీసీసీ చీఫ్ భేటీ
- గెలుపు గుర్రాల అవకాశాలతో జాబితాకు సీఎం ఆదేశం

హైదరాబాద్,

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించిన కసరత్తును కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌తో పాటు జూబ్లీహిల్స్ ఎన్నిక షెడ్యూల్ కూడా వస్తుంది కాబట్టి.. కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థి ఎంపికపై ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగానే ఈరోజు ఉదయం సీఎం రేవంత్ రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ భేటీ అయ్యారు. ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికల అభ్యర్థులతో పాటు జూబ్లీహిల్స్ అభ్యర్థిపై చర్చ జరిగింది. ఈ నెల 6న ఏఐసీసీలో స్క్రీనింగ్ కమిటీ సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలో స్క్రీనింగ్ కమిటీ సమావేశంకు ముందే అభ్యర్థుల ఎంపికను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థి ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. దీనిపై నివేదిక ఇవ్వాలని ముగ్గురు మంత్రులకు ఆయన సూచించారు. తాజా రాజకీయ పరిస్థితులను వివరిస్తూ.. నివేదికలో అభ్యర్థుల పేర్లు, వివరాలు ఉండాలని -మిగతా 2లో



## తెలంగాణలో శాంతి భద్రతలకు పెద్దపీట

- సమర్థంగా స్థానిక ఎన్నికల నిర్వహణ
- సాంకేతికతను ఉపయోగించుకుని వెళతాం
- ఖాళీల భర్తీని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళతా
- నూతన డీజీపీగా బాధ్యతలు చేపట్టిన శివధర్ రెడ్డి

హైదరాబాద్

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని నూతన డిజిపిగా బాధ్తయలు స్వీకరించిన శివధర్ రెడ్డి తెలిపారు. మాకు బలమైన జట్టు ఉంది. క్షేత్రస్థాయిలో సాంకేతికతను వినియోగించుకుంటాం అన్నారు. రాష్ట్రంలో పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరగా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతామని నూతన డీజీపీ శివధర్ రెడ్డి -మిగతా 2లో

# నేడు మద్యం, మాంసం దుకాణాలు బంద్

(మొదటి తరువాయి)

షాపుల ముందు బారులు తీరారు. 2న హైదరాబాద్ నగరవ్యాప్తంగా మద్యం, మాంసం దుకాణాలు బంద్ కావడంతో.. సిటీలోని వైన్ షాపుల వద్ద రద్దీ పెరిగింది. నగరంలో ఎక్కడ చూసినా మాంసం, మద్యం దుకాణాలు జనాలతో కిక్కిరిసి పోయాయి. గాంధీ జయంతి ఎఫెక్ట్‌తో.. మంగళవారం ఒక్కరోజే రూ.270 కోట్ల వ్యాపారం జరిగినట్లు సమాచారం. బుధవారం రూ.300 కోట్ల సేల్స్ పెరగవచ్చని ఎక్సైజ్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. మద్యం వ్యాపారులు భారీ స్టాక్‌తో సేల్స్‌కు రెడీ అయ్యారు. దీంతో వైన్ షాపులు, లిక్కర్ మార్టుల వద్ద మందుబాబుల కోలాహలం నెలకొంది. ఈ నేపథ్యంలో మద్యం దుకాణాల ముందు క్యూలైన్లలో మందు బాబులు హల్ చల్ చేస్తున్నారు.

# మల్లికార్జున ఖర్గేకు అస్వస్థత

(మొదటి తరువాయి)

పాల్గొనడంతోపాటు, ఉత్తర కర్ణాటకలో భారీ వరదలు, పంట నష్టం బాధితులను ఆదుకోవాలని కర్ణాటక ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర సాయానికి లేఖ రాస్తానని కూడా చెప్పారు. ఈ క్రమంలో ఆయన అస్వస్థతకు గురయ్యారు. ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న ఖర్గేను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పరామర్శించారు. గురువారం నాడు ఆయన ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉంది.

# కేంద్ర కేబినేట్ కీలకనిర్ణయం

(మొదటి తరువాయి)

పలాస, .రాజధాని అమరావతిలోని శాఖమూరు ప్రాంతాల్లో ఈ కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. తెలంగాణ రాష్ట్రంలో. .భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం, ములుగు జిల్లా కేంద్రం(గిరిజన ప్రాంతం), .జగిత్యాల జిల్లా - రూరల్ మండలం చెల్గల్, .వనపర్తి జిల్లా - నాగవరం శివార్ ప్రాంతాల్లో విద్యాలయాలను కేంద్రం ఏర్పాటు చేయనుంది. మొదటిసారిగా అన్ని 57 కేంద్రీయ విద్యాలయాలను జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా మూడు సంవత్సరాల ప్రాథమిక ప్రీ-ప్రైమరీ తరగతులైన బాలవాటికలను కలిగి ఉంటాయి.

# జూబ్లీహిల్స్ ఎన్నికపై సీఎం రేవంత్ కసరత్తు

(మొదటి తరువాయి)

పేర్కొన్నారు. గెలుపు గుర్రాన్ని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నిలబెట్టాలన్న కోణంలోనే నివేదిక ఉండాలని సీఎం పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికశాతం స్థానాలను కైవసం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ అంశంలో ఇన్‌ఛార్జ్ మంత్రులతోపాటు ఎంపీల భాగస్వామ్యంతో వెళ్లాలని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూడా సమావేశమై ఈ అంశంపై చర్చించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్, తుమ్మల నాగేశ్వర రావు జిల్లా ఇన్‌ఛార్జిలుగా ఉన్నారు. టికెట్ ఆశిస్తున్న అభ్యర్థుల జాబితాను సిద్ధం చేయాలని జిల్లా ఇన్‌ఛార్జిలకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అలానే గెలుపు కోసం అనుసరించే ప్రణాళికలను కూడా సిద్ధం చేయాలని సూచించారు. ఇక్కడ బీసీ అభ్యర్థిని రంగంలోకి దించుతారా? లేదా ఓసీకి అవకాశం ఇస్తారా? అన్నది ఇంకా క్లారిటీ లేదు. బీసీ కోటాలో అంజాన్ కుమార్ యాదవ్, నవీన్ యాదవ్, బొంతు రామ్మోహన్ రేసులో ఉన్నారు. రెడ్డి కోటలో సీఎస్ రెడ్డి, రంజిత్ రెడ్డిలు ఉన్నారు.

# పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో హింస

## పోలీస్ కాల్పుల్లో పదిమంది దుర్మరణం



న్యూఢిల్లీ

పాక్ ఆక్రమిత కశ్మీర్ లో జరుగుతోన్న నిరసనలు హింసాత్మకంగా మారాయి. పాక్ బలగాలు జరిపిన కాల్పుల్లో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. మంగళవారం మరో ఇద్దరు చనిపోయారు. దీంతో పదిమంది మృత్యువాతపడ్డారు. దీంతో ప్రభుత్వంపై ఆందోళనకారులు విరుచుకు పడ్డారు. పాక్ తీరును ఎండగట్టారు. బాఘ్, ముజఫరాబాద్, మిర్పూర్ ప్రాంతాల్లో ఈ మరణాలు చోటుచేసుకున్నాయని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. అవామీ యాక్షన్ కమిటీ నేతృత్వంలో కొన్నిరోజులుగా పీవోకేలో నిరసనలు జరుగుతున్నాయి. పాక్ ప్రభుత్వం దశాబ్దాలుగా తమను రాజకీయంగా, ఆర్థికంగా అణగ దొక్కుతోందని నిరసనకారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. 70 ఏళ్లకుపైగా పీవోకేలోని ప్రజలకు ప్రాథమిక హక్కులు కూడా కల్పించలేదని వాపోయారు. పీవోకేలో మౌలిక సంస్కరణలు తీసుకురావాలని.. తమ 38 డిమాండ్లను అమలుచేయాలని డిమాండ్ చేస్తూ షటర్-డౌన్.. వీల్-జామ్ పేరుతో అవామీ యాక్షన్ కమిటీ ఈ ఆందోళనలకు పిలుపునిచ్చింది.? ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తీవ్రమవుతుండడంతో ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పాక్ ప్రభుత్వం పెద్ద సంఖ్యలో బలగాలను మోహరించింది. ఇంటర్నెట్‌ను నిలిపివేసింది. ఈ నిరసనలతో మార్కెట్లు, దుకాణాలు, రవాణా సేవలు నిలిచిపోయాయి. ఈ ఉదయం ఆందోళనకారులు రాళ్లు రువ్వారు. తమను అడ్డుకునేందుకు బ్రిడ్జిలపై ఉంచిన షిప్పింగ్ కంటైనర్లను నదిలోకి నెట్టేశారు. ఈ క్రమంలోనే కాల్పులు జరిగాయి.

# కేంద్రప్రభుత్వ ఉద్యోగులక తీపివార్త

ఈ డీఏ పెంపుతో పాటు క్యాబినెట్ మరికొన్ని నిర్ణయాలు తీసుకుంది. రూ.5,863 కోట్లతో 57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. అలాగే రూ.11,440 కోట్లతో పప్పుధాన్యాల స్వయం సమృద్ధికి ఆమోదం ఇచ్చింది.

# నేషన్ ఫస్ట్ ఆర్ఎస్ఎస్ నినాదం

(మొదటి తరువాయి)



మనం అనే సామూహిక భావన వైపు నడిపించే ప్రయాణమే ఆర్ఎస్ఎస్ అని వివరించారు. ఆర్ఎస్ఎస్‌కు అనేక అనుబంధ సంస్థలు ఉన్నా.. వాటి అంతిమ లక్ష్యం ఒక్కటేనని.. జాతీయతే అగ్రస్థానమని స్పష్టం చేశారు. అంతేకాకుండా ఈ అనుబంధ సంస్థల మధ్య వైరుధ్యాలు ఉండవని పేర్కొన్నారు. సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ హెడ్గేవార్ దేశ నిర్మాణంతోపాటు స్వాతంత్ర్య పోరాటం కోసం ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా మోదీ గుర్తు చేశారు. ఇక స్వాతంత్ర్యం అనంతరం ఆర్ఎస్ఎస్‌పై అనేక దాడులు జరిగాయని.. వాటన్నింటినీ తట్టుకుని నిలబడిందని ప్రధాని మోదీ తెలిపారు. శతాబ్ది ఉత్సవాలు జరుపుకొంటున్న ఆర్ఎస్ఎస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పేదల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు ఆర్ఎస్ఎస్ కృషి చేస్తోందన్నారు. అసత్యంపై సత్యం, అన్యాయంపై న్యాయం, అధర్మంపై ధర్మం గెలుస్తుందన్నారు. 'నది తన ప్రవాహంతో అనేక భూముల్లో పచ్చదనం పెంచుతుంది.

నదీ ప్రవాహంలా ఆర్ఎస్ఎస్ కూడా ప్రజలకు సేవ చేస్తోంది. విద్య, వైద్యం, రైతులకు అనేకవిధాలుగా సంఘ్ సేవలు అందిస్తోంది. మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తోంది. ఆర్ఎస్ఎస్ చేసే ప్రతి పనిలో నేషన్ ఫస్ట్ అనేది కన్పిస్తోంది. గతంలో సంస్థ స్ఫూర్తిని అణచివేసేందుకు తప్పుడు కేసులు బనాయించడం, నిషేధించడం వంటి అనేక ప్రయత్నాలు జరిగాయి. అయినా ఆర్ఎస్ఎస్ అన్నింటినీ తట్టుకొని నిలబడింది' అని మోదీ పేర్కొన్నారు. అనేక సవాళ్లు ఎదుర్కొన్నప్పటికీ ఈ సంస్థ నేటికీ బలంగా నిలబడిందన్నారు. అవిశ్రాంతంగా దేశానికి, సమాజానికి సేవ చేస్తోందన్నారు. వారి ప్రయత్నాలు దేశంపై ఉన్న భక్తి, త్యాగం, నిబద్ధతకు నిదర్శనమన్నారు. తాజాగా విడుదల చేసిన రూ.100 నాణెంపై ఓవైపు జాతీయచిహ్నం.. మరోవైపు భారతమాత చిత్రం ఉంటుందన్నారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో మన కరెన్సీపై భరతమాత ఉండటం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. మరోవైపు ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భందా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతీయులను చొరబాటుదారుల నుంచి రక్షించేందుకే డెమొగ్రఫిక్ మిషన్ చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించిన సంగతి తెలిసిందే.అదీకాక వచ్చే ఏడాది బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో వరుసగా మరోసారి పాలనా పగ్గాలు చేపట్టాలని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అడుగులు వేస్తున్నారు. ఆ క్రమంలో ముస్లింలు అధికంగా ఉన్న బంగ్లాదేశ్ నుంచి ఓట్ల కోసం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ చీఫ్ మమతా బెనర్జీ చొరబాటుదారులను ప్రోత్సహిస్తున్నారని ప్రధాని మోదీ గతంలో విమర్శించిన విషయం విదితమే

# బీసీ హక్కుల కోసం బిఆర్ఎస్ ఉద్యమించాలి

(మొదటి తరువాయి)

**వచ్చేయేడు లక్షమందితో బతుకమ్మ నిర్వహిస్తా**

**స్థానిక ఎన్నికలపై గందరగోళం తొగించాలి: కవిత**



హైదరాబాద్

బతుకమ్మ వేడుకల సందర్భంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. చింతమడక నుంచి లండన్ వరకు బతుకమ్మను తీసుకెళ్లిన అనుభవం ఉందని గుర్తుచేసిన ఆమె, ప్రస్తుతం తెలంగాణలో సోయి లేని ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. బతుకమ్మ నిమజ్జనంలో సీఎం పాల్గొనడం ఆహ్వానించదగ్గ విషయమేనని పేర్కొన్న కవిత, అయితే గిన్నిస్ రికార్డ్ కోసం బతుకమ్మను వాడుకోవడం ఎందుకని ప్రశ్నించారు. కేవలం పది వేల మంది మహిళలతో బతుకమ్మ నిర్వహించి అవమాన పరిచారని ఆరోపించారు. వచ్చే సంవత్సరం లక్ష మంది మహిళలతో బతుకమ్మ జరిపి గిన్నిస్ రికార్డులో స్థానం సంపాదిస్తామని కవిత ప్రకటించారు. బీసీ కులగణన చేపట్టినప్పుడు తప్పు అన్నారు, కానీ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల జీవో ఇచ్చిన వెంటనే కేసులు వేశారని కవిత విమర్శించారు. రేవంత్ రెడ్డి సన్నిహితులే ఈ కేసులు వేశారని ఆమె ఆరోపించారు. బీసీ హక్కుల కోసం బీఆర్ఎస్ ఉద్యమం చేస్తే మంచిదని సూచించారు.బీజేపీ నేత ఈటెల రాజేందర్‌పై కూడా కవిత ఘాటు కామెంట్స్ చేశారు. ఎవరూ పోటీ చేయొద్దంటూ బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారు. ఈటెల వ్యాఖ్యలు వ్యక్తిగతవేనా? లేక బీజేపీ పార్టీ స్టాండ్‌నా? అని ప్రశ్నించారు. మహారాష్ట్రలా ఎన్నికలు రద్దవుతాయని ఈటెల చెప్పడం కోర్టులను ప్రభావితం చేసే ప్రయత్నమేనని ఆమె విమర్శించారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును పాస్ చేసినప్పటికీ, వర్గీకరణ వారీగా రిజర్వేషన్లు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని కవిత వ్యాఖ్యానించారు. ఈ నెల 8న కోర్టు తీర్పు వచ్చిన తర్వాత మా కార్యాచరణను ప్రకటిస్తామని ఆమె వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగు తాయో లేదో ఇంకా క్లారిటీ లేదని, పోటీపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు రిపేర్ పనులను ప్రభుత్వం చేపట్టడం స్వాగతించదగ్గదని పేర్కొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

(మొదటి తరువాయి)

తాము కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. అయితే కాంగ్రెస్ చిత్తశుద్ధితో పనిచేయడం లేదన్నారు.

తెలంగాణ రాష్టంలో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో.. రాష్టంలోని ప్రధాన పార్టీలన్నీ ఎన్నికలకు రంగం సిద్ధం చేశాయి. ఈ నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. తమ పార్టీ బలహీనంగా లేదని, బలంగా ఉందని.. రానున్న స్థానిక ఎన్నికల్లో నెం.1గా నిలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. రామచందర్ రావు స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లపై అధికార పార్టీపై విమర్శలు చేశారు. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశ్యం జీవోలో లేనందున 42 శాతం రిజర్వేషన్లకు తాము మద్దతు ఇస్తున్నామని ఆయన తెలిపారు.ఈ విషయంలో ప్రభుత్వం ముందు నుండి నాటకాలు ఆడుతోందని ఆయన అన్నారు. అలాగే గవర్నర్, బీజేపీ అడ్డుకుంటున్నాయని ఆరోపించిందని, అయితే ఇప్పుడు జీవోను ఎలా జారీ చేశారని ఆయన ప్రశ్నించారు. ఈ జీవోను గతంలోనే ఇచ్చి ఉంటే సమస్య ఇంతవరకు వచ్చేది కాదని రామచందర్ రావు అభిప్రాయపడ్డారు. తమ పార్టీ ఎన్నికలకు పూర్తిగా సిద్ధంగా ఉందని రామచందర్ రావు ప్రకటించారు. స్థానిక ఎన్నికలపై కోర్టులకు వెళ్లిన వారికే ఆ విషయం తెలుసునని, తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీకి బలం బాగా పెరిగిందని, గత ఎన్నికల్లో ఓటింగ్ శాతం కూడా పెరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈసారి స్థానిక ఎన్నికల్లో తాము అత్యధిక స్థానాలు గెలుచుకుని నంబర్ వన్ పార్టీగా నిలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# తెలంగాణలో శాంతి భద్రతలకు పెద్దపీట


(మొదటి తరువాయి)


తెలిపారు. నూతన డీజీపీగా ఆయన లక్డీకపూల్‌లోని డీజీపీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. వేద మంత్రాలతో డీజీపీ కార్యాలయంలోకి ఆయన్ను పండితులు ఆహ్వానించారు. తెలంగాణ 6వ డీజీపీగా 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారి శివధర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్నారు. తెలంగాణ డీజీపీగా అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. పోరాట మార్గం వీడేందుకు సిద్ధమని ఇటీవల నక్సల్స్ నేత లేఖ రాశారు. జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని వారిని కోరుతున్నాం. మావోయిస్టుల సిద్ధాంతాలు ఆచరణలో విఫలమయ్యాయని భావిస్తున్నాం. లొంగిపోయిన వారికి అన్ని రకాలుగా అండగా ఉంటాం. రాష్ట్రంలో పోలీసుస్టేషన్ల సంఖ్య కంటే పోలీసుల్లో నైపుణ్యాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటాం. పోలీసు శాఖ ప్రత్యేక విభాగాల్లోని ఖాళీలను నిపుణులతో భర్తీ చేస్తాం అని డీజీపీ తెలిపారు. తెలంగాణలో శాంతి భద్రతలు కాపాడం మా మొదటి కర్తవ్యం. తెలంగాణ అభివృధికి, పెట్టుబడులు రాకకు లా అండ్ ఆర్డర్ ఎంతగానో దోహదపడుతుంది. మా ముందు ఉన్న లక్ష్యం స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించడం. మీడియా సహకారం చాలా అవసరం. పోలీస్ శాఖలో 17 వేల పోస్టులు ఖాళీ ఉన్నాయి, వాటిని భర్తీ చేయాలి. మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవడండి. మావోయిస్టులపై నమోదు అయిన కేసులు విషయంలో సానుకూలంగా వ్యవహరిస్తా. మావోయిస్టుపై వేధింపులు ఉండవు. ప్రభుత్వం ముందు మీరు ఆత్మసమర్పణ చేసుకోండి, ముందుకు రండి. మావోయిస్టు పార్టీ నుండి బయటికి రండి. మావోయిస్టు పొలిట్ బ్యూరో సుజాత ఇటీవలే మావోయిస్టు పార్టీని వీడారు. వేణుగోపాల్ ఇచిన స్టేట్మెంట్ జగన్ ఖండించారు. మావోయిస్ట్ నేత జగన్ ఇచిన స్టేట్మెంట్ అందరూ చూసాం. వీరి మధ్యలో సమస్యలు ఉన్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం మావోయిస్టులకు అందించాల్సిన బెనిఫిట్స్ అందిస్తాం. సైబర్ క్రైమ్ నేరాలు అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటాం. పోలీస్ సిబ్బంది స్కిల్స్ పెంచుతాం. బేసిక్ పోలింగ్ అండ్ విజువల్ పోలీసింగ్ మానిటరింగ్ సిస్టమ్ ఇంప్రూవ్ చేస్తాము' అని కొత్త డీజీపీ శివధర్ రెడ్డి చెప్పారు.

# అక్షర వేదం తెలుగు దినపత్రిక రిపోర్టర్స్ కి
# పాఠకులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు దసరా శుభాకాంక్షలు


అక్షర వేదం చీఫ్ ఎడిటర్
పందిళ్ళ రవీందర్9030653934


అక్షర వేదం తెలంగాణ చీఫ్ బ్యూరో
పొన్నం ప్రసాద్ గౌడ్


గుర్రం సందీప్
ధర్మారం మండలం రిపోర్టర్



జీకే రాజు పెద్దపల్లి జిల్లా రామగిరి
మండలం రిపోర్టర్ 9666728333


గౌని యాదగిరి,
మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి.


పి.మహేందర్ కోరుట్ల
నియోజక వర్గ ఇంచార్జీ


మంతెన సతీష్ చెన్నూరు
ఆర్ సి 9949502388


మరిపెడ మండలం
న్యూస్ రిపోర్టర్


అక్షర వేదం హనుమకొండ జిల్లా
స్టాఫ్ రిపోర్టర్ పందిళ్ళ నరేష్


నల్లగొండ సురేష్
అక్షర వేదం హైదరాబాద్
జిల్లా ఇన్చార్జ్


ప్రతాపగిరి శ్రీనివాసులు హనుమకొండ
అక్షర వేదం పత్రిక సలహాదారులు
ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత
హనుమకొండ జిల్లా మేదరి మహేంద్ర
సంఘం అధ్యక్షులు


మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఇంచార్జ్
9346366734
బొడ్డు వెంకన్న


వినోద్ కుమార్
గద్వాల జిల్లా ఇంచార్జ్


సయ్యద్ ఇక్బాల్
అక్షర వేదం మహబూబ్
నగర్ జిల్లా ఇంచార్జ్


శాఖమూరి వెంకట్
హైదరాబాద్ జిల్లా
ముషీరాబాద్ మండల్
రిపోర్టర్


సతీష్ ఐజ
మండల్ రిపోర్టర్


కే. సురేష్ వనపర్తి జిల్లా
అక్షర వేదం ఇంచార్జ్


మల్దకల్ మండలం
జోగులాంబ గద్వాల
గజేంద్ర గౌడ్


దబ్బెట శంకర్, గోదావరిఖని
అక్షర వేదం రామగుండం
నియోజకవర్గం ఇంచార్జ్


ఆనంపల్లి స్వామి
మహా ముత్తారం మండల్ రిపోర్టర్


మాదేశి శ్రావణ్ కుమార్ మంథని

## ఉప్పరపల్లి గ్రామ ప్రజలకు రావణాసుర బొమ్మ దాతగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్ సమ్మయ్య గౌడ్ చిలువేరు



**అక్షర వేదం /ఉప్పర పల్లి ,కేసముద్రం మండలం :-అక్టోబర్ 1.** కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో యువత యూత్ క్లబ్ అనుబంధంగా గత 20 సంవత్సరాల నుండి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలలో భాగంగా రావణాసుర వధ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి కేసముద్రం మున్సిపాలిటీలోని సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ తన వంతుగా రావణాసుర బొమ్మకు దాతగా నిలిచారు..ఈ సందర్భంగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ... గ్రామ ప్రజలంతా కలిసి దసరా ఉత్సవాలను పురస్కరించుకొని చేస్తున్నటువంటి రావణాసుర వద కార్యక్రమంలో నన్ను మీ కుటుంబ సభ్యునిగా భావించి మీతోపాటు భాగస్వామిని చేసినందుకు నాకు చాలా సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తపరిచారు. అదేవిధంగా గ్రామ యువత యూత్ మాట్లాడుతూ... అన్నా మా గ్రామం నుండి మా యువత యూత్ అడిగిన వెంటనే స్పందించి దసరా ఉత్సవాలలో భాగంగా రావణ సుర వద కార్యక్రమానికే కాదు. మీరు మా గ్రామంలో పేదింటికి ఒక బిడ్డగా ఆడబిడ్డలకు అన్నగా యువతకు సోదరునిగా గ్రామ ప్రజలకు ఒక బిడ్డగా మీరు చేస్తున్నటువంటి సేవలు మరువలేనివని సమ్మి గౌడ్ ఫౌండేషన్ పట్ల వర్షం వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో యువత యూత్ క్లబ్ అధ్యక్షులు తండా సంపత్, ఉపాధ్యక్షులు పలస రాకేష్,రావణాసుర ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎటురోజు పరిపూర్ణ చారి, ఉపాధ్యక్షులు తండా శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కోమాకుల రమేష్, పబ్బతి సారంగం, శాగంటి రాములు, ముదురుకోళ్ల రమేష్, అడప రమేష్, ఎండి షబ్బీర్, ప్రవీణ్, శ్రీకాంత్, గంట రవి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.


## మహాలక్ష్మి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వైభవలక్ష్మిగా దర్శనమిచ్చిన అమ్మవారు

**అక్షర వేదం/వరంగల్ జిల్లా వెంకటేశ్వరపల్లి:-అక్టోబర్ 1.**



వరంగల్ జిల్లా వెంకటేశ్వరపల్లి స్వయంవ్యక్త శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం సన్నూరులో నిర్వహిస్తున్న శ్రీ మహాలక్ష్మి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం పదవరోజున వైభవలక్ష్మి అమ్మవారుగా దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తల మండలి,ఆలయ అభివృద్ధి కమిటి, ఆలయ అనువంశిక పూజారులు,వికాస తరంగిణి సభ్యులు,సన్నూరు సేవా బృందం, భక్తులు తదితరులు పాల్గొన్నారు.ఈ రోజు అమ్మవారిని క్రీమ్ కలర్ పట్టువస్త్రంతో అలంకరింపజేసి, పాయసం, లడ్డూ ప్రసాదాన్ని నైవేద్యంగా సమర్పించి అమ్మవారిపై ఉన్న భక్తిని చాటుకున్నారు.ఈ సందర్భం పురస్కరించుకొని ఆలయ అనువంశిక ఆలయ అర్చకులు శ్రీమాన్ ఎ.వి రంగాచార్య ఆ అమ్మగారి దివ్య ఆశీస్సులు భక్తుల ఎడ ఉండటానికి గాను కడురమణీయంగా,దివ్యంగా పూజా సంకల్పం కావించారు.

## మహాలక్ష్మి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వీరలక్ష్మిగా దర్శనమిచ్చిన అమ్మవారు



**అక్షర వేదం/వరంగల్ జిల్లా, వెంకటేశ్వరపల్లి :-అక్టోబర్ 1.** వరంగల్ జిల్లా వెంకటేశ్వరపల్లి స్వయంవ్యక్త శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం సన్నూరులో నిర్వహిస్తున్న శ్రీ మహాలక్ష్మి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం తొమ్మిదవ రోజున వీరలక్ష్మీ అమ్మవారుగా దర్శనమిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తల మండలి,ఆలయ అభివృద్ధి కమిటి,ఆలయ అనువంశిక పూజారులు, వికాస తరంగిణి సభ్యులు, సన్నూరు సేవా బృందం,భక్తులు తదితరులు పాల్గొన్నారు.ఈ రోజు అమ్మవారిని ఎరుపురంగు పట్టువస్త్రంతో అలంకరింపజేసి,శాకాన్నం, కలుహోర ప్రసాదాన్ని నైవేద్యంగా సమర్పించి అమ్మవారిపై ఉన్న భక్తిని చాటుకున్నారు.ఈ సందర్భం పురస్కరించుకొని ఆలయ అనువంశిక ఆలయ అర్చకులు శ్రీమాన్ ఎ.వి. రంగాచార్య ఆ అమ్మ దివ్య ఆశీస్సులు భక్తుల ఎడ ఉండటానికి గాను కడురమణీయంగా,దివ్యంగా పూజా సంకల్పం కావించారు.

# ఆపదలో ఉన్న నిరుపేదలకు హెల్పింగ్ హ్యాండ్స్ సేవలు.. అభినందనీయం





**- ప్రజాహిత కార్యక్రమాలలో నేను సైతం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**అక్షర వేదం ప్రతినిధి:కమాన్ పూర్, అక్టోబర్ 01:** హెల్పింగ్ హ్యాండ్స్ చేస్తున్న ప్రజాహిత కార్యక్రమాల్లో నేను సైతం భాగస్వామిగా మారతానని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఈ మేరకు బుధవారం కమాన్ పూర్ మండల కేంద్రంలో హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 29 నిత్యావసర సరుకులను పేదలకు అందజేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హెల్పింగ్ హ్యాండ్స్ వారు ఇప్పటివరకు 80 లక్షల రూపాయల వరకు సహాయ సహకారాలు అందించడం గొప్ప విషయమన్నారు. గత శివరాత్రి పర్వదినం రోజున వంద మంది నిరుపేదలకు సహాయం చేసే కార్యక్రమం చేపట్టడం హర్షనీయమన్నారు. అలాగే ఇప్పటివరకు ఎందరో నిరుపేదలకు ఆపద కాలంలో సహాయ సహకారాలు అందించాలని వారి శ్రమ వృధా పోదని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు చేయుతనందించడంలో హెల్పింగ్ హ్యాండ్స్ మరింతగా ముందుండాలని సూచించారు. హెల్పింగ్ హ్యాండ్స్ చేసే సేవా కార్యక్రమాలకు మా వంతుగా సంపూర్ణ సహకారం ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ సయిాద్ అన్వర్, మాజీ ఎంపిపి లు మల్యాల రామచంద్రమ్ గౌడ్, కోలేటి మారుతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్, డాక్టర్ పి విజయ్ కుమార్, నాయకులు గడప కృష్ణమూర్తి, రంగు సత్యనారాయణ గౌడ్, బొంపల్లి రాజయ్య, ఇనగంటి మురళి మనోహర్ రావు, రామారావు, పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, అనవేన లక్ష్మీరాజం, బీజేపీ నాయకుడు మచ్చగిరి రాము తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి

**- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



**అక్షర వేదం/ వనపర్తి:** దుర్గామాత అనుగ్రహం వలన ప్రజలంతా బాగుండాలని అందులో మనం కూడా ఉండాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.దేవి నవరాత్రుల్లో భాగంగా బుధవారం ఖిల్లా ఘణపురం మండలం లోని మండల కేంద్రంలోని కుర్వగేరిలో ప్రతిష్టించిన అమ్మవారిని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సందర్శించుకున్నారు.అనంతరం వెంకటపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని దర్శించుకునే ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.అనంతరం పార్వతపురం గ్రామంలో అమ్మవారిని దర్శించుకున్నారు. మామిడిమాడ గ్రామం లో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు కార్యక్రమంలో ఖిల్లా ఘణపురం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 41వ దుర్గా పూజను నిర్వహించిన తెలంగాణ బీహార్ సహయోగ్ సమితి

**-ముఖ్య అతిధిగా హాజరైన మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే ఎం.రాజశేఖర్ రెడ్డి**



**హైదరాబాద్, అక్టోబర్ 01 (అక్షర వేదం) :** నవరాత్రుల సందర్భంగా తెలంగాణ బీహార్ సహయోగ్ సమితి ఆధ్వర్యంలో 41వ దుర్గామాత పూజను మల్కాజ్‌గిరిలోని ఇందిరా నెహ్రూ నగర్‌లో బినయ్ కుమార్ యాదవ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. నవరాత్రి సందర్భంగా కమిటీ వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. బుధవారం అష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని మల్కాజిగిరి ఎమ్మెల్యే ఎం.రాజశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి హిమాన్షు తివారీ, గౌతమ్ నగర్ కార్పొరేటర్ రాముయాదవ్, వినాయక్ నగర్ కార్పొరేటర్ రాజలక్ష్మి, మల్కాజిగిరి కార్పొరేటర్ శర్వణ్ కుమార్, నంది కాటి శ్రీధర్ బాబు, బీజేపీ నేత వెంకట్, మహేశ్, ప్రజాసంఘం అధ్యక్షుడు పీపుల్ వెంకట్, ధనంజయ్ సింగ్, శ్యామ్ మోహన్ యాదవ్, సచిన్ సింగ్, వీరేంద్ర సింగ్, హరి సింగ్ పెద్ద సంఖ్యలో ప్రజలు పూజలో పాల్గొనగా, అతిథులకు ప్రధాన కార్యదర్శి సాగర్ భగత్, ప్రోగ్రాం ఇంచార్జి మనోజ్ యాదవ్, హరీస్ యాదవ్, అనిల్ ఠాకూర్, పంకజ్ యాదవ్, హరీస్ యాదవ్, ఆనంద్ గుప్తా, మిశ్రాతమ్ బికాస్, ఉత్కృష్టం బికాస్, ఉత్కృష్టం బికాస్, ఉత్కృష్టం బికాస్, ల్యావ్, పూజా కార్యక్రమంలో ఎరాల్గొన్నారు. రామ్ యాదవ్, శివ కుమార్, వినోద్ గుప్తా, అడ్డగుట మనోజ్ యాదవ్, జైంట్ యాదవ్, సుశీల్ కుమార్, సుశీల్, ఓజా జీ, ప్రతి ఒక్కరూ మాతృ దేవతను ఆరాధించేలా చేశారు. బీహార్ మహిళా అసోసియేషన్ ద్వారా బాలబాలికల కోసం వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించి సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా నిలిచారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థినీ సన్మానించిన మాజీ మంత్రి



**అక్షరవేదం/వనపర్తి:** వనపర్తి పట్టణం 22 వ వార్డు శ్వేత నగర్ కాలనికి చెందిన తాజుద్దీన్ కూతురు ముస్కాన్ వి ఆర్ కె డబ్ల్యు కాలేజ్ లో ఎం బి బి యస్ సీటు సాధించారు. ఈ సందర్భంగా లిమాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి నివాసంలో శాలువా తో సన్మానించి భవిష్యత్తులో ఉన్నత స్థాయి కి ఎదగాలని అభినందించారు.

ఈ కార్యక్రమంలోవాకిటి శ్రీధర్, జోహెబ్ హుస్సేన్, గులాం కాదర్ ఖాన్, ఆరిఫ్, ఖాదర్, రసూల్, ఖాజా మొయినద్దీన్ అలీ, ఖలీల్, సునీల్ జావీద్, చిట్యాల రాము, తదితరులు పాల్గొన్నారు.

## సత్యనారాయణ సతీమణి శ్యామలను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

**కమాన్ పూర్, అక్టోబర్ 1:(కొమురం భీమ్ న్యూస్)** కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి రంగు సత్యనారాయణ గౌడ్ సతీమణి రంగు శ్యామల గౌడ్ ఇటీవల శాస్త్ర చికిత్స చేయించుకుని ఇంటికి చేరుకొనడం జరిగింది. ఈ నేపథ్యంలో ఆమె ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకోవడం కోసం రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు వారి స్వగృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు

## దేవి సంస్థ ఆధ్వర్యంలో 'ధడక్-2025' పేరుతో నవరాత్రి సంబరాలు



**హైదరాబాద్, అక్టోబర్ 01 (అక్షర వేదం) :** భక్తి, సంస్కృతుల కలబోతగా అత్యంత నగరంలో ప్రతిష్టాత్మకంగా 'ధడక్-2025'ను దేవి సంస్థ చీఫ్ అడ్వైజర్ రాజు మాదిపాడిగె, గౌరవ ఛైర్‌పర్సన్ ప్రసన్న మాదిపాడిగె ఆధ్వర్యంలో మహిళా పారిశ్రామికవేత్తలు, సాంస్కృతిక ప్రతినిధుల బృందంతో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో శ్రీ మాతా దుర్గా పూజను వైభవోపేతంగా నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమంగానే కాకుండా, సామాజిక స్ఫూర్తి, ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఈ కార్యక్రమంలో ఫౌండర్ ఛైర్‌పర్సన్ నీలిమ వేముల, కో-ఫౌండర్, వైస్ ఛైర్‌పర్సన్ కళ్యాణి గుడుగుంట్ల, కో-ఫౌండర్ పల్లవి నాగళ్ల, వైస్ ఛైర్‌పర్సన్ డా.కళ్యాణి గుడుగుంట్ల, వైస్ ప్రెసిడెంట్ డా.శ్రావంతి గుమ్మడి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

**- అమ్మవారిని వేడుకున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్**



**అక్షర వేదం ప్రతినిధి:కమాన్ పూర్, అక్టోబర్ 1:**
ప్రజలందరూ సుభిక్షంగా సంతోషంతో జీవించాలని దుర్గామాత అమ్మవారి దీవెనలు, ఆశీస్సులు అందరిపై ఉండాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వేడుకున్నారు. దేవి శరన్నవరాత్రోత్సవాల్లో బాగంగా బుధవారం రోజున కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలోనీ హనుమాన్ ఆలయంలో, కమాన్ పూర్ గ్రామంలోని సుభాష్ నగర్ , కిష్టంపల్లె హనుమాన్ ఆలయం, కమాన్ పూర్ ఎక్స్ రోడ్ బాపూజీ నగర్, గుండారం గ్రామంలో భవాని యూత్ ఆధ్వర్యంలో, రాజేందర్ నగర్ లోని దుర్గామాతలను దర్శించుకున్నారు. అలాగే కమాన్ పూర్ లో ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాతను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలు అమ్మవారి దీవెనలతో సంతోషంగా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ను సన్మానించారు . ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, బీఆర్ఎస్ మహిళ విభాగం మండల అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిందం తిరుపతి, మాజీ జడ్పీటీసీ మేకల సంపత్ యాదవ్, ఏ. ఎం.సీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మిమల్లు, పెంచికల్ పేట్ మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, జూలపల్లి మాజీ ఉప సర్పంచ్ పోలుదాసరి సాయి కుమార్, నాయకులు తోట రాజ్ కుమార్, పెండ్లి నారాయణ, పల్లె నారాయణ,పొట్ల సతీష్, పోలుదాసరి వినోద్, కొలిపాక శంకర్, అనవేన భూమయ్య, చొప్పరి శ్రీనివాస్, ఎలాబోయిన రామ్మూర్తిలతో పాటు నిర్వాకులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

**-జియాగూడ ఇందిరానగర్ నల్లపోచమ్మ, ముత్యాలమ్మ ఆలయంలో కన్యకాపూజలో పాల్గొన్న చిన్నారులు**


**-మహాంకాళి దేవాలయంలో పూజల్లో పాల్గొన్న సంఘ సేవకులు గొడుగు ఆంజనేయులు ముదిరాజ్ తదితరులు**





**హైదరాబాద్, అక్టోబర్ 01 (అక్షర వేదం) :**
దుర్గామాత దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు జియాగూడ, పురానాపూల్, కుల్సుంపురా, రహీంపురా పరిసర ప్రాంతాలలో వైభవోపేతంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం జియాగూడ ఇందిరానగర్లోని చారిత్రాత్మక నల్లపోచమ్మ, ముత్యాలమ్మ దేవాలయంలో కన్యకాపూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బాలికలు పెద్దసంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు. దేవాలయ కమిటీ, ఆదిజాంబవ సంక్షేమ సంఘాల సంయుక్తాధ్వర్యంలో వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. సాయంత్రం అమ్మవారికి అఖండ హారతి ఇచ్చారు. జియాగూడ మహాంకాళి వీధిలోని చారిత్రాత్మక మహాంకాళి దేవాలయంలో ఆలయ ధర్మకర్త, ప్రముఖ సంఘ సేవకులు గొడుగు ఆంజనేయులు ముదిరాజ్ నేతృత్వంలో మహాచండీ హెూమం, ప్రత్యేక పూజలు, అన్నప్రసాదాల వితరణ, పలు ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. సంజయ్నగర్లోని చారిత్రాత్మక నల్లపోచమ్మ, తుల్జాభవాని ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు జోరుగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన భారీ దుర్గామాత విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.


## 10వ రోజున మహిశాసుర మర్దిని గా అమ్మవారి దర్శనం



**అక్షర వేదం ప్రతినిధి:కమాన్ పూర్ అక్టోబర్ 1:**
మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణం ముందు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వాహకులు ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో బుధ వారం రోజున మహిశాసుర మర్దిని దేవిగా అమ్మవారు దర్శనమిచ్చారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 10 వ రోజున అమ్మవారిని మహిశాసుర మర్దినిగా అలంకరించి, వేద పండితులైన గడియారం సత్యనారాయణ శర్మ , మంత్రోచ్చానలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనేకమంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని, అనంతరం తీర్థ ప్రసాదలు అన్న ప్రసాదం స్వీకరించారు.

## భాల్ని ధర్మారం గ్రామంలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**జగన్మాత దుర్గా మాత ఊరేగింపుతో కన్నుల పండుగ**



**అక్షర వేదం/భాల్ని ధర్మారం గ్రామం, మరిపెడ మండలం :- అక్టోబర్ 1.**
నేడు భాల్ని ధర్మారం గ్రామం లో గ్రామ యుత్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ జగత్ జనని శ్రీ జగన్మాత దుర్గా మాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ నవరాత్రులు భక్తులు భక్తి పారవశ్యంతో ప్రతి రోజూ ఆడబిడ్డల చేత కొలాటాలు బతుకమ్మ పాటలు నృత్యాలు చేసి నేడు ఆ తల్లి జగన్మాత ను నేడు ఊరెగింపుగా ప్రజలందరు కలిసి భక్తి పారవశ్యంతో నిమజ్జనం చేయడం జరిగింది.లోకా క్షేమ , ఆరోగ్య మస్తు గ్రామ ప్రజల క్షేమ ఆరోగ్య మస్తు అంటూ నినాదాలతో ఊరి ప్రజలంతా ఐక్యమై ఒకటై ఆ తల్లి ని కన్నీటి వీడ్కోలు మధ్య నిమజ్జనం పూర్తి చేశారు.తర్వాతి మరుసటి రోజు విజయదశమి వేడుకలకు సిద్ధం అయినారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి భాల్ని ధర్మారం గ్రామం తరుపున విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జైపూర్ మండలంలోని పలు గ్రామాలను సందర్శించిన ఎంపీఓ




**అక్షర వేదం, జైపూర్,అక్టోబర్ 1**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపు రావు జైపూర్ మండలం ఎల్కంటి, ఇందారం,గ్రామపంచాయతీలని ఆప్ ఇన్స్పెక్షన్ లో భాగంగా సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. పారిశుధ్య పనులను, నర్సరీ, సెగ్రి గేషన్ షెడ్, స్మశానవాటిక ను పరిశీలించారు. గ్రామంలో నీటి నిల్వ లేకుండా చూడాలని, క్రమం తప్పకుండా ఓ హెచ్ స్ ఆర్ ట్యాంక్ లు శుభ్రపరచాలని, రెగ్యులర్గా క్లోరినేషన్ చేయాలని, రికార్డులు ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని ఆదేశించడం జరిగింది. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ,సుమన్, శ్రీనివాస్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఫేస్ వన్, ఫేస్ టు, ఎన్నికలు జరిగే మండలాల వివరాలు..

**- ఫేస్ వన్ లో ఎన్నికలు జరిగే మండలాలు**




బయ్యారం, చిన్నగూడూరు, దంతాలపల్లి, గార్ల, గూడూరు, మహబూబాబాద్, నర్సింహులపేట, పెద్దవంగర, తొర్రూరు మండలాలు...
అక్టోబర్ 10, నుండి నామినేషన్ల స్వీకరణ, అక్టోబర్ 23వ తేదీ, ఉదయం 7 నుండి సాయంత్రం 5 వరకు పోలింగ్..
ఫేస్ టు, ఎన్నికలు జరిగే మండలాలు...డోర్నకల్, గంగారం, ఇనుగుర్తి, కేసముద్రం, కొత్తగూడ, కురవి, మరిపెడ, నెల్లికుదురు, సీరోలు, మండలాలు..
అక్టోబర్ 13, నుండి నామినేషన్ల స్వీకరణ, అక్టోబర్ 27వ తేదీ, ఉదయం 7 నుండి సాయంత్రం 5 వరకు పోలింగ్
గౌని యాదగిరి అక్షర వేదం న్యూస్ రిపోర్టర్ మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి.

## మెట్పల్లిలో గోల్ హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో లక్కీడ్రా

**- ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ చేతులమీదుగా బహుమతుల పంపిణీ**



**అక్షర వేదం/కోరుట్ల అక్టోబర్ 1:**
మెట్ పల్లి పట్టణంలోని గోల్ హను మాన్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గత 11 సంవత్సరా లుగా ఏర్పాటు చేస్తున్న దేవి శరన్న వరాత్రి ఉత్సవాల్లో ప్రత్యేక పూజ లో పాల్గొన్న ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ నిర్వాహకులు ఏర్పాటు చేసిన లక్కీ డ్రా లో భాగంగా భక్తు లకు బహుమతులు కేటాయించి డ్రా నిర్వహించి విజేతలకు బహు మతులు అందజేశారు ఇందులో భాగంగా మొదటి బహుమతినీ కో రుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజ య్ లక్కీ కూపన్ ఓపెన్ చేసి విజే త పేరు ప్రకటించగా ఎలక్ట్రిక్ స్కూ టీ పట్టణానికి చెందిన మదన్ కు మార్ ప్రజపత్ ను అదృష్టం వరిం చింగా అధ్యక్షుడు ఏశమేనీ గణేష్ యూత్ సభ్యులతో కలిసి విజేతకు ఎలక్ట్రిక్ స్కూటీని అందజేశారు అ లాగే రెండు, మూడు బహుమతు లు రెండు ప్రెషర్ కుక్కర్లు, 21 మం దికి హాట్ బాక్సులు,50 మందికి అ మ్మవారి చీరలు నిర్వాహకులు అం దజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మె ల్యే కల్వకుంట్ల సంజయ్ తో పాటు 19 వ వార్డు ఇంచార్జ్ న్యాయవాది ఆకుల ప్రవీణ్, ఆకుల మానస, ఆ రో వార్డు మాజీ కౌన్సిలర్ బంగారు కాళ్ళ కిషోర్, మాజీ కౌన్సిలర్ అం గడి పురుషోత్తం, గోల్ హనుమాన్ యూత్ అధ్యక్షుడు ఎశమేని గణే ష్, ఉపాధ్యక్షుడు బిజనపల్లి మనో హర్, ప్రధాన కార్యదర్శి కనికరపు ప్రవీణ్, బిజినపల్లి శ్రీనివాస్, రామ గిరి కార్తీక్, సాయి రోషన్, మారంప ల్లి రాజు, తాళ్లపల్లి కృష్ణా గౌడ్, న గురి శ్రీనివాస్, ఎండి కాజా, బజరం గ్ తడాస్, వేముల నర్సయ్య, చం దన్ సాయి తదితరులు పాల్గొ న్నారు

## బాశెట్టి హరీష్ ను ఘనంగా సన్మానించిన ఆర్యవైశ్య సంఘం



**అక్షర వేదం/కోరుట్ల అక్టోబర్ 1:**
ఇటీవలే జగిత్యాల జిల్లా ప్రెస్ క్లబ్ ఎన్నికలలో ఏకగ్రీవంగా కార్యవర్గ స భ్యుడిగా గెలుపొందిన బాశెట్టి హరీ ష్ ను దేవి నవరాత్రి ఉత్సవాల సం దర్భంగా మెట్ పల్లి పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు మైలార పు రాంబాబు జగిత్యాల జిల్లా ఆ ర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు మై లారపు లింబాద్రి. పట్టణ ఆర్యవైశ్య సంఘం ఘనంగా సన్మానించింది ఈ సందర్భంగా మైలారపు రాంబా బు మాట్లాడుతూ జగిత్యాల జిల్లా ప్రెస్ క్లబ్ కార్యవర్గంలో మా మెట్ ప ల్లి పట్టణానికి చెందిన మా ఆర్యవై శ్యులు హరీష్ కు అవకాశం కల్పిం చిన జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ మరియు జిల్లా అధ్యక్షుడు చీటీ శ్రీ నివాసరావు కు. మెట్ పల్లి ప్రెస్ క్ల బ్ ప్రింట్ మీడియా అధ్యక్ష కార్య దర్శి,కార్యవర్గానికి ప్రత్యేక ధన్య వాదాలు తెలియజేశారు ఈ కార్య క్రమంలో వాసవి దేవాలయ అధ్య క్షుడు చాడ సురేష్ కుమార్ వాసవి గార్డెన్ అధ్యక్షుడు కోట కిరణ్ పట్ట ణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్య దర్శి ఎల్మీ రవికుమార్ కోశాధికారి దొంతుల లక్ష్మీనారాయణ మెట్ ప ల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డై రెక్టర్ పుల్లూరి నవీన్ కుమార్, చిట్టి మిల్లి శ్రీనివాస్, జొన్న శ్రీనివాస్ తది తరులు పాల్గొన్నారు.

## దసరా పండుగ ఏర్పాట్లను పరి శీలించిన కమిషనర్ మోహన్



**అక్షర వేదం/కోరుట్ల అక్టోబర్ 1:**
మున్సిపల్ కమిషనర్ టి మోహన్ దసరా పండుగ పురస్కరించుకొని మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ ఆ వరణలో స్టేజి, లైటింగ్ మరియు జంబి గద్దె పరిసరాల్లో బారికేడ్లు ఏ ర్పాట్లను పరిశీలించారు.కమిషనర్ మాట్లాడుతూ లైటింగ్ అధికంగా పె ట్టాలని ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని జంబి గద్దె పరిసరాల్లో సిబ్బందిని ఏర్పాటు చేయాలని తె లిపినారు మెట్ పల్లి పట్టణ ప్రజలం దరికీ దసరా పండుగ శుభాకాంక్ష లు తెలియజేశారు ఈ కార్యక్రమం లో డి ఈ నాగేశ్వరరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, ఎన్వి రాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, టీఎంసీ సోమిడీ శివ, శ్రీకాంత్ పా ల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ పిల్లి చంద్రశేఖర్ ను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు..!




**అక్షర వేదం ప్రతినిధి:కమాన్ పూర్ : అక్టోబర్ 01:**
మండల కేంద్రంలోని పిల్లిపల్లి గ్రామానికి చెందిన కమాన్ పూర్ -2 మాజీ ఎంపీటీసీ పిల్లి చంద్రశేఖర్ ను బుధవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఇటీవల పిల్లి చంద్రశేఖర్ అనారోగ్య బారిన పడటం తెలిసిన విషయమే. ఈ నేపథ్యంలో మంత్రి శ్రీధర్ బాబు ఆయన స్వగృహానికి వచ్చి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## విద్యుత్తు తీగలు అమర్చి ఆటవి జంతువులను వేటాడితే కటినచర్యలు



**అక్షర వేదం, చెన్నూరు, అక్టోబర్ 1**
మంచిర్యాల జిల్లా చెన్నూరు అడివి డివిజన్ పరిధి లో ఎవరైనా విద్యుత్తు తీగలు అమర్చి ఆటవిజంతువులను వేటాడితే కటినచర్యలు తీసుకుంటామని చెన్నూరు అటవీ డివిజన్ అధికారి కె.సర్వేశ్వర్ అన్నారు.చెన్నూరు డివిజన్ పరిధిలో ఒతుకుల పల్లి కొత్తపల్లి అతవి ప్రాంతములో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు వన్యప్రాణుల కోసం కరెంట్ వైర్లు పెట్టారని పక్కా సమాచారం రాగ మంగళవారం రోజు రాత్రి సమయములో మా సిబ్బంది రాత్రి సమయంలో ఎంతో సాహసం చేసి తొలగించడం జరిగింది. ఈ ఏరియాలో ఎవరు పెట్టారని శాఖ పరంగా విచారణ చెప్పట్టమని తెలిపారు. బాధ్యుల పైన తగుచర్యలు తెసుకొంటామని, తెలిపారు.ఆటవిజంతువులను వేటాడిన, వాటి అవాసలకు ముప్పు తలపెట్టిన ఉరులు ఉచ్చులు అమర్చిన ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు.చెన్నూరు అటవీ డివిజన్లలోమూడు రేంజ్ ల లో ఆటవిజంతువుల మనుగడవ్ కోసం అనేక అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని తెలిపారు.

## ఉద్యమ యాదిలో....సాగరహారం




స్వరాష్ట్రం కోసం సబ్బండ వర్ణాలు ఏకమై సంద్రాన్ని తలపించిన క్షణం
వలస పాలకుల వంచన పై ముక్కోటి తెలంగాణ ఏకమై పిడికిలి బిగించిన తరుణం అడుగులో అడుగు వేస్తూ దూసుకు వచ్చిన జన సునామీని చూసి ఢిల్లీ పెద్దలు భీతిల్లిన దినం...అణచివేతపై రణ నినాదం చేస్తూ పోలీసు తూటాలకు ఎదురెల్లి పోరాడిన తెలంగాణ చైతన్యం రెట్టించిన ఉత్సాహంతో కదనరంగంలో దూకి తెలంగాణ చేసిన జన కవాతును ప్రపంచానికి రుచి చూపించిన వైనం....స్వరాష్ట్ర ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకు వెళ్లిన అద్భుత ఘట్టం... సాగర హారం జై తెలంగాణ

## సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా హెల్ప్ లైన్ ఏర్పాటు

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



**అక్షర వేదం, మంచిర్యాల్ అక్టోబర్ 1**
2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలో జెడ్ పి టి సి, ఎం పి టి సి, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు నిర్వహించనున్న ఎన్నికల దృష్ట్యా నామినేషన్లు, పరిశీలన, ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్, పోస్టల్ బ్యాలెట్ ఇతర ఎన్నికల సంబంధించి సమాచారం, ఫిర్యాదులు, ఇతర దరఖాస్తుల కొరకు హెల్ప్ లైన్ నం.08736- 250501 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ప్రవర్తన నియమావళి అమలులో ఉందని, నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి హెల్ప్ లైన్ నెంబర్ లో సమాచారం అందించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సంబంధిత సమాచారం, ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని తెలిపారు.

## దసరా సమ్మేళణానికి మిత్ర కృష్ణకు హిందూ సేవా సమాజ్ ఆహ్వానం



**హైదరాబాద్, అక్టోబర్ 01 (అక్షర వేదం) :**
విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని హిందూ సేవా సమాజ్ ఆధ్వర్యంలో ఈనెల రెండవ తేదీన సాయంత్రం 6 గంటలకు గోల్కొండ వద్ద నిర్వహించనున్న దసరా సమ్మేళనం కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సెల్ మాజీ చైర్మన్, కార్వాన్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మిత్ర కృష్ణకు ఆహ్వాన పత్రం అందజేస్తున్న హిందూ సేవా సమాజ్ ప్రతినిధులు. చారిత్రాత్మక ప్రదేశంలో దసరా సమ్మేళనం నిర్వహిస్తుండడం అభినందనీయమని ఈ సందర్భంగా మిత్ర కృష్ణ ఉత్సవ నిర్వాహకుల కృషిని కొనియాడారు.

# ప్రతి నెల మొదటి తారీకున బిల్డింగ్ కార్మికులకు సెలవు దినం

**- బిల్డింగ్ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కొండ ఉప్పలయ్య**



**అక్షర వేదం/మరిపెడ:- అక్టొబర్ 1 .**
ప్రతి నెల ఒకటవ తారీఖున బిల్డింగ్ కార్మికులు సెలవు దినంగా పాటించాలని ఇది ఎన్నో సంవత్సరం నుంచి అనాదిగా వస్తున్న సెలవు దినమని వారన్నారు .నెల మొత్తం కష్టపడి నెల మొదటి తారీకున యూనియన్లు గ్రామ కమిటీల నుంచి మొదలుపెడితే రాష్ట్ర కేంద్ర కమిటీల వరకు యూనియన్ సమావేశాలై తమకు సంబంధించిన మంచి చెడ్డలను చర్చించుకుని మళ్లీ నెల రోజుల కార్యక్రమాన్ని ఎంచుకొని పనిచేయడానికి సానుకూలంగా ఏర్పరచుకునే రోజు నెల మొదటి తారీకున కావున బిల్డింగ్ కార్మికులందరూ ఈ విధివిధానాలను అమలు చేస్తూ ప్రతి మొదటి తారీఖున సెలవు దినంగా ప్రకటించాలని వారు కోరారు .కొంతమంది యూనియన్ తో సంబంధం లేకుండా మా యూనియన్ పేరు ఉపయోగించుకుని మొదటి తారీకున పని చేస్తున్న కార్మికుల దగ్గర నుండి దండగలు వేస్తున్నట్టు ,మాకు సమాచారం అందుతుందని అంతేకాకుండా మా యూనియన్ పేరుని అవసరాల కోసం వాడుకుంటున్నారని కూడా తెలిసిందని ఇట్టి విషయాన్ని సంబంధిత అధికారులకు తెలియపరచి చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని వారు అన్నారు .కనుక బిల్డింగ్ కార్మికులందరికీ కూడా ఇది గమనించి వ్యక్తి సంఘాలను ప్రోత్సహించకుండా అవసరాల కోసం కొట్లాడుతున్న మరిపెడ మండల బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు సంఘంతో కలిసి వచ్చి తమ హక్కుల్ని సాధించుకోవాలని వారన్నారు. అంతే కాకుండా ఈ మధ్యకాలంలో మనం పోరాడి సాధించుకున్న ప్రమాదపు నష్టపరిహారాన్ని అలాగే సహజపు మరణ నష్టపరిహారాన్ని ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పచెప్పారని దీనిని తక్షణమే వాపస్ తీసుకొని ఎల్ వో ఆఫీస్ ల ద్వారానే కార్యక్రమాల్ని కొనసాగించాలని వారన్నారు. లేనిపక్షంలో బిల్డింగ్ కార్మికులందరూ ఇతర కార్మికులను కూడగట్టుకొని సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్ద ఉద్యమాలు చేస్తామని ఇది ప్రభుత్వాలకు తీరనినష్టమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులుసురబోయిన భిక్షం భుస్పాక ముత్తయ్య సుంకర బానోత్ మాల్సూరు వెంకన్న కామిల్ల ఎంకన్న జిన్నా యాకన్న జనక జామ్మూర్తి కృష్ణమూర్తి భానోత్ జిన్న మైసయ్య.తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**అక్షర వేదం,భీమారం,అక్టోబర్ 1**
మంచిర్యాల జిల్లా భీమారం మండలంలోని వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజా సంక్షేమం కొరకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, రిజిస్టర్లు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అన్ని సదుపాయాలు కల్పించి మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించే విధంగా పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యారంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అన్ని ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలను కల్పించి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అడవి సోమన్ పల్లి ఇసుక క్వారీలో ఇసుక మాఫియా దోపిడి రాజ్యమేలుతోంది

-ప్రభుత్వ అధికారిక వెబ్సైట్ లో ఇసుక టెండర్ కు సంబంధించి ధ్రువీకరణ పత్రాలు శూన్యం
-నిబంధనలను తుంగలో తొక్కుతూ రాత్రి పగలు ఇష్టారాజ్యంగా ఇసుకను తోడేస్తున్న వైనం
-ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తూ సహజ సంపదను కొల్లగొడుతున్న ఇసుక కార్విల్లో మైనింగ్ అధికారుల నివారణ చర్యలు శూన్యం
-పత్రికల్లో ఎన్ని కథనాలు వచ్చిన స్పందించని అధికార యంత్రాంగం పట్ల ప్రజల్లో పలు అనుమానాలు



**అక్షర వేదం/మంథని,అక్టోబర్1:**
పెద్దపల్లి జిల్లాలోని అడవి సో మన్ పల్లి ఇసుక కార్విలో మైనింగ్ భారీ ఇసుక మాఫియా రాజ్యమేలుతోంది.
మంథని మండలం అడవి సోమన్ పల్లి గ్రామంలో గల ఇసుక క్వారీ నుండి రోజూ కొన్నివేల లారీలతో కొన్ని లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక అక్రమంగా దోపిడి రవాణా జరుగుతుంది.ఈ ఇసుక క్వారీ నిర్వహించడానికి ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేవని, క్వారీ రెన్యువల్ ఒప్పందం కూడా లేదని ప్రజల నుండి తీవ్ర ఆరోపణలు వస్తున్న ఈ ఇసుక క్వారీనీ ఆపడానికి ఏ అధికారి రాకపోవడం పట్ల మైనింగ్ అధికారుల సహకారంతో ఇసుక దోపిడీ చేస్తున్నారనే బలమైన ఆరోపణలకు తావిస్తుంది.
ప్రభుత్వ మైనింగ్ అధికారిక వెబ్సైట్ లో అడవి సోమన్ పల్లి ఇసుక క్వారీకి సంబంధించిన ఎలాంటి టెండర్ ధ్రువీకరణ పత్రాలు లేకున్నా అనుమతులు ఉన్నాయని ఇసుక క్వారీ నిర్వాహకులు ప్రజలను మభ్యపెడుతూ కాలం వెళ్లదీసే ప్రయత్నం చేయడం పట్ల క్వారీ నిర్వాహకులపై,మైనింగ్ అధికారులుపై పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ క్వారీ పర్మిషన్ లో జిల్లాలనే మార్చారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ మైనింగ్ అధికారులు ఏ జిల్లాకు పర్మిషన్ ఇచ్చారన్న ప్రశ్నలకు క్వారీ నిర్వాహకులు అధికారులు సమాధానం చెప్పడం లేదు.ఈ ఇసుక క్వారీకి పర్మిషన్ లేదు కదా అని క్వారీ యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే బాధ్యత లేని సమాధానం చెప్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి.ఇసుక క్వారీ లారీలు ఏలాంటి సమయ పాలన పాటించక రోడ్లపై సామాన్య ప్రజానీకుల ప్రాణాలు నెత్తురు ఒడుతూ ప్రాణాలు గాల్లో కలుస్తున్న నిత్యం కొన్ని కోట్ల రూపాయల విలువైన ఇసుకను మాఫియాగా ఏర్పడి పట్టణాలు దాటిస్తూ ఇసుకను దోచేస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ ప్రజా సంపదను సొమ్ము చేసుకుంటున్నారు.ఈ అక్రమ ఇసుక రవాణాపై మైనింగ్ సిబ్బంది నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరించడం పట్ల పలు అనుమానాలకు, అధికారులపై మాఫియా ఒత్తిడి ఏమైనా ఉందా?మైనింగ్ ఇసుక మాఫియా లాభాల్లో ఏమైనా చాటు లావాదేవీలు చేస్తున్నారా అని ప్రజల నుండి తీవ్ర విమర్శలు రేకెత్తిస్తున్నాయి.ఈ మాఫియా ఇసుక క్వారీ పట్ల ఇప్పటికైనా మైనింగ్,రెవెన్యూ అధికారుల్లో చలనం వచ్చి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసి ప్రభుత్వం నిబంధనలు అతిక్రమిస్తున్న అడవి సోమన్ పల్లి ఇసుక క్వారీ యజమానులపై ప్రభుత్వ జిల్లా యంత్రాంగం చట్ట పరమైన చర్యలు చేపట్టి అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు..

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**- మంథని సిఐ బి.రాజు గౌడ్**

**అక్షర వేదం అక్టోబర్ 01,రామగిరి.**
రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సైబర్ జాగృతి దివాస్ లో భాగంగా బుధవారం పన్నూరు గ్రామంలో గల వీటిసి సెంటర్లో సైబర్ క్రైమ్ అవేర్నెస్ ప్రోగ్రాం మంథని సిఐ బి.రాజు ఆధ్వర్యంలో రామగిరి ఎస్సై టి.శ్రీనివాస్ మరియు సిబ్బంది నిర్వహించి సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.





# ఉన్నత కులాలకు ఓటు నిరాకరణ ఉద్యమం చేద్దాం..

-బీసీల జనాభా ప్రకారంగా ఎమ్మెల్యే సీట్లు ఇవ్వడం లేదు
-బీసీల జనాభా ప్రకారంగా ఎంపీ సీట్లు ఇవ్వడం లేదు
-బీసీల జనాభా ప్రకారంగా ఎమ్మెల్సీ సీట్లు ఇవ్వడం లేదు
-బీసీల జనాభా ప్రకారంగా కార్పొరేషన్ చైర్మన్ సీట్లు ఇవ్వడం లేదు
-బీసీల జనాభా ప్రకారంగా ఉద్యోగాలు ఇవ్వడం లేదు
-తెలంగాణ రాష్ట్ర మహేంద్ర మేదరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జొర్రిగల శ్రీనివాస్



**అక్షర వేదం/ హైదరాబాద్**
ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్స్ అమలు చేసి బీసీలనోట్లో మట్టి కొట్టి బీసీ లకు రావలసిన ఉద్యోగాలను ఉన్నత కులాలకు ఇస్తున్నారు బీసీలకు కాంట్రాక్టులు ఇవ్వడం లేదు బీసీలు పరిశ్రమలు పెట్టుకుంటానంటే భూములు కేటాయించడం లేదు 78 సంవత్సరాలుగా బీసీలకు రావలసినటువంటి అన్ని అవకాశాలను ఎవరు అనుభవిచారో మనందరికీ తెలుసు.దోపిడీ చేశారు ఇవి దోపిడి కులాలు ఇప్పటివరకు దోచుకున్నది సరిపోలేదు ఇంకా దోచుకోండని వాళ్లకు ఓట్లు వేద్దామా?

బీసీ కుల సంఘాలు బీసీ నాయకులు నేను చెప్పేది వినండి కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీ బీజేపీ పార్టీ లేదా మరో ఉన్నత కులాల నాయకత్వ లోని పార్టీ నాయకుల ఇంటి గడప ముందు వారి దర్శనాల కోసం ఎదురుచూడాల్సిన అవసరం లేదు, వారిని దేహి అని రిజర్వేషన్లు అడుక్కోవాల్సిన అవసరం లేదు,

అగ్రకుల పార్టీలకు ఓటు వేయొద్దని ప్రచారం మొదలు పెట్టండి ఓటు నిరాకరణ ఉద్యమాన్ని ఉధృతం చేయండి , అన్ని రాజకీయ పార్టీల గజ దొంగలు మీ ఇంటి ముందు మీ దర్శనం కోసం గంటలు గంటలు వేచి ఉండే రోజులు వస్తాయి మహాభారతంలో కృష్ణుడి బోధనను పాండవుల ఆచరణ ను అనుసరిద్దాం, అధికారం లో వాటా ఇవ్వని కౌరవుల పైన పాండవులు చేసింది ధర్మయుద్ధం అయితే, మన ఓటుతో అధికారాన్ని అడ్డం పెట్టుకొని దోపిడి కులాలు మనకు అధికారంలో వాటా ఇవ్వకపోవడం కూడా అధర్మమే "ఓటు నిరాకరణ" అనే ధర్మ యుద్ధాన్ని సాగిద్దాం

వారి అధికారాన్ని కూల్చే ఓటు అనే మహాస్త్రం మన చేతిలో ఉంది సబ్సిడీలతో ఆడుక్కునే విధానానికి స్వస్తి చెప్పి అధికారమనే పీఠం కొరకు కలిసి నడుద్దా

అరణ్యవాసం అజ్ఞాతవాసం వీడుదాం అధికారమనే సింహాసనాన్ని అధిరోహిద్దాం పదండి ముందుకు పదండి ముందుకు, అధికార పీఠం పిలుస్తోంది పదండి ముందుకు పదండి ప్రభంజనం వలె, నిజం చెపుతు చైతన్య పరుస్తుగళం మనదే బలం మనదే ఓటు మనదేవిజయం మనదే పదండి ముందుకు పదండి ముందుకు అధికార పీఠం పిలుస్తోంది అగ్రకుల పార్టీల బానిసల్లారా! చేవసచ్చిన చవటల్లారా! అంపశయ్య మీదనే ఉండండి నెత్తురు సలసల కాగే యువకుల్లారా! సైనికులై కదలండి పల్లె పల్లెకు ఇంటి ఇంటికి కర్తవ్యం బోధిద్దాం ఓటు చైతన్యం కలిగిద్దాం గజ దొంగల అధికారాన్ని కూల్చేచేద్దాం

అధికార పీఠాన్ని పట్టేద్దాం!

# దేవులపల్లి రమేశ్ కు జాతీయ సాహితీ కిరీటి పురస్కారం



**అక్షర వేదం సిద్దిపేట, అక్టోబర్ 01**
సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన కవి రచయిత దేవులపల్లి రమేశ్ కు జాతీయ సాహితీ కిరీటి పురస్కారం లభించింది. హైదరాబాద్ బిర్లా ఆడిటోరియంలో జరిగిన శ్రీశ్రీ కళా వేదిక,155 వ పట్టాభిషేక మహోత్సవం సందర్భంగా శ్రీశ్రీ కళా వేదిక, మేనేజింగ్ డైరెక్టర్ డా.కత్తి మండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, యువజన అధ్యక్షులు గరిమెళ్ళ రాజేంద్రప్రసాద్, చేతుల మీదుగా కవి, రచయిత, బీసీ గురుకుల ఎంజేపీ తెలుగు అతిధి ఉపాధ్యాయుడు, దేవులపల్లి రమేశ్ సాహిత్య సేవలు అందిస్తున్నందుకు గాను జాతీయ సాహితీ కిరీటి పురస్కారంతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రచయిత దేవులపల్లి రమేశ్, మాట్లాడుతూ. తెలుగు భాషను కాపాడుకోవాల్సిన ప్రతి తెలుగు వారి మీద ఉందని జాతీయ స్థాయిలో సాహితీ కిరీటి పురస్కారం ఇచ్చినందుకు సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్య లక్ష్మి, నూక సంపత్ కుమార్,సతీష్, విజయ్ కుమార్, కరుణాకర్,వివిధ రాష్ట్రాల కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో ఎం.సి.హెచ్ ఆసుపత్రిలో 250 ప్రసవాలు....

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
-మంచి వైద్య సేవలు అందిస్తున్న బృందానికి ప్రత్యేక అభినందనలు
-పెద్దపల్లి ఎం.సి.హెచ్ పని తీరు పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



**అక్షర వేదం ప్రతినిధి:పెద్దపల్లి, అక్టోబర్ -01:**
సెప్టెంబర్ నెలలో పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని ఎం.సి.హెచ్ ఆసుపత్రిలో రికార్డు స్థాయిలో 250 ప్రసవాలు జరిగాయని, దీనికి కృషి చేసిన అధికారులను ప్రత్యేకంగా అభినందిస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో ఎన్నడు సాధించని విధంగా సెప్టెంబర్ నెల జిల్లా లోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల యందు కలుపుకొని 503 ప్రసూతులు నిర్వహించినందుకు గాను జిల్లా వైద్యాధికారి డాక్టర్ వాణిశ్రీ, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత డాక్టర్లను, సిబ్బందిని క్షేత్రస్థాయి సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.జిల్లా ఆసుపత్రి లో గతంలో డెలివరీ లు సరాసరి 130 ఉండగా సెప్టెంబర్ నెలలో అత్యధికంగా అల్ టైం రికార్డు స్థాయిలో 250 డెలివరీ లు జరిగాయని, ఈ సంవత్సరము లోనే ఏర్పాటు చేసిన నవజాత శిశు కేంద్రం ద్వారా 68 మంది నవ జాత శిశువు లకు చికిత్స అందించడం జరిగిందని అన్నారు. గతంలో సరాసరి ఒపీ నెలకీ 12,500 ఉండగా గత సంవత్సర కాలంలో క్రమంగా పెరిగి ఈ నెల 26,730 కు చేరుకుందని , దీనిలో అధికంగా జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పీడీయాట్రిక్స్, గైనాకలజీ, కంటికి సంబందించిన ఒపీ, చెవి ముక్కు గొంతు, డెంటల్ మరియు స్కిన్ ఒపీ లు రెట్టింపు కొన్ని విభాగలలో మూడు రేట్లు పెరిగాయని అన్నారు. గతంలో ఇన్ పేషెంట్ ఒక నెలకు సరాసరి 1100 ఉండగా ఈ సెప్టెంబర్ 2025 నెలలో 2300 మంది ఇన్ పేషెంట్ సర్వీస్ పొందారని, గతంలో ఆర్థోపెడిక్ సర్జరీలు సరాసరి నెలకు 9 మేజర్ 10 మైనర్ ఉండగా ఈ నెల 34 మేజర్ 27 మైనర్ శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరిగింది. జనరల్ సర్జరీ గతంలో మేజర్ మరియు మైనర్ కలిపి 20 కాగా ఈ నెల 45 నిర్వహించారు. గతంలో కంటి శస్త్ర చికిత్సలు పెద్దపల్లి లో ఆపరేషన్ థియేటర్ లేనందున మన కంటి వైద్యులు పెద్దపల్లి జిల్లా పేషెంట్ లను కరీంనగర్ ఆసుపత్రి లో సర్జరీ చేసేవారు. ఈ సంఖ్య నెలకు 20 ఉండగా, నూతనంగా ఏర్పాటు చేసిన కంటి ఆపరేషన్ థియేటర్ వల్ల సెప్టెంబర్ 2025 గాను 229 కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. గతంలో ఈ.ఎన్.టి, డెంటల్ సర్జరీ లు నిర్వహించే వాళ్ళు కాదని, గత నెల 15 ఈ.ఎన్.టి ప్రొసీజర్స్ మరియు 529 డెంటల్ ప్రొసీజర్స్ నిర్వహించారని, గతంలో రక్త పరీక్షలు నెలకు 15 వేలు సరాసరి చేసేవారని, నేడు ఆ సంఖ్య 31 వేలకు పెరిగిందని, గతంలో స్కానింగ్ సేవలు సరాసరి నెలకు 800 ఉండగా ఈ నెల 1960 స్కానింగ్ సేవలు చేశారు.గతంలో టిఫ్ఫా స్కానింగులు , 2 డి ఎకో సేవలు జరిగేవి కావని, నేడు సెప్టెంబర్ నెలలో 123 టిఫ్ఫా స్కానింగ్ లు, 164 2డి ఎకో లు చేయడం జరిగిందని అన్నారు . గతంలో ఫిజియోథెరపీ సేవలు నెలకు 120 కాగా గత నెల 678 మందికి ఫిజియోథెరపీ సేవలు చేయడం జరిగింది.జిల్లాలో 5148 గర్భిణీ స్త్రీలను నమోదు చేయగా, అందులో 4,581 గర్భిణీలను మూడు నెలల లోపే నమోదు చేశారు. వీరందరికీ 100 శాతం , నాలుగు గర్భిణీ పరీక్షలను ప్రభుత్వ ఆసుపత్రుల యందు నిర్వహించారు. రాష్ట్రీయ బాల స్వాస్త్ కార్యక్రమంలో 99882 విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. సమగ్ర టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమములో 72,495 మందికి ఛాతి ఎక్స్ రే లు నిర్వహించారు. ఇందులో 1097 టి.బి. వ్యాధి గ్రస్తుల గుర్తించి చికిత్స అందించు చున్నారు. ఎన్. సి. డి. స్క్రీనింగ్ 416530 మందికి 95% గా స్క్రీనింగ్ నిర్వహించారు. స్వస్థ్ నారి సశక్త్ పరివార అభియాన్ కార్యక్రమములో 104 శిబిరంలో నిర్వహించి 7634 మహిళలకు స్పెషలిస్ట్ డాక్టర్ ల చే పరీక్షలు నిర్వహించడం జరిగింది. అదనముగా 27210 మంది మహిళలకు ఆయుష్మాన్ మరియు బస్తీ దవాఖాన ల ద్వారా పరీక్షలు నిర్వహించడం జరిగింది అని అన్నారు.

# స్ట్రాంగ్ రూం లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష





**అక్షర వేదం ప్రతినిధి:పెద్దపల్లి, అక్టోబర్ 01:**
బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపెల్లి జిల్లాలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల, రామగిరి లోని జేఎన్టీయూ మంథని ఇంజనీరింగ్ కళాశాల, గోదావరిఖనిలోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలను స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు నిమిత్తం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ, డి.సి.పి కరుణాకర్ లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలోని 6 మండలాలు , రామగిరి మండలంలోని జేఎన్టియు కళాశాలలో మంథని నియోజకవర్గ పరిధిలోని 4 మండలాలు, గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ మరియు పి.జి (గోదావరిఖని) కళాశాలలో పాలకుర్తి, అంతర్గం, ధర్మారం, మండలాలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులు భద్రపర్చేందుకు స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు.స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు, కౌంటింగ్ నిర్వహణ సంసిద్ధత ను కలెక్టర్ పరిశీలించారు. మంథని, గోదావరిఖని నియోజకవర్గం సంబంధించి 7 మండలాలకు స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ అక్టోబర్ 23న, పెద్దపల్లి నియోజకవర్గానికి సంబంధించి 6 మండలాలకు పోలింగ్ అక్టోబర్ 27న జరుగుతుందని అన్నారు.ఈ పర్యటనలో జడ్పీ సీఈవో నరేందర్, ఆర్డీవో లు గంగయ్య, సురేష్, తాహసిల్దారులు, ఎంపీడీవోలు, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను కలిసిన గ్రూప్ 1 ఉద్యోగి



**అక్షర వేదం ప్రతినిధి:పెద్దపల్లి, అక్టోబర్ 01:**
సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను ఇటీవలె నియమితులైన గ్రూప్ 1 ఉద్యోగి అగుమామిడి అఖిల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1ఫలితాలలో రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన అగుమామిడి అఖిల్ రెడ్డి 475.5 మార్కులు, 176 వ ర్యాంక్ రావడంతో పెద్దపల్లి అసిస్టెంట్ ఆడిట్ అధికారిగా గా ఎంపిక అయ్యారు.సెప్టెంబర్ 27న ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్స్ తీసుకున్న తర్వాత బుధవారం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి, అసిస్టెంట్ ఆడిట్ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు.

# విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన

– డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి



**అక్షరవేదం/వనపర్తి:**
విజయదశమి పండుగ సందర్భంగా డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు, ఏఐపిసి నేషనల్ హెడ్ (హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్) వనపర్తి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. చెడుపై మంచి సాధించిన విజయంగా దసరాను జరుపుకుంటూ, ప్రజల జీవితాల్లో ఆనందం, శ్రేయస్సు ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అయిన విజయదశమి సందర్భంగా వనపర్తి జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో దసరాకు సాంస్కృతిక ప్రాధాన్యత ఉందని, విజయానికి చిహ్నంగా దీనిని జరుపుకుంటారని తెలిపారు.దుష్ట శక్తులను సంహరించి, ముల్లోకాలను రక్షించిన ఆ దుర్గాదేవి అనుగ్రహంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమం విజయవంతం కావాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో విలసిల్లాలని ప్రార్థిస్తూ రాష్ట్ర ప్రజలందరికీ విజయదశమిశుభాకాంక్షలు తెలిపారు.

# కానిస్టేబుల్ నుంచి గ్రూప్ 1 అధికారి గా ఎంపిక

– ఎంపిడిఓ గా ఎంపికైన చిప్ప గణేష్ కు కలెక్టర్ ప్రత్యేక అభినందనలు
– గ్రూప్ 2 లో ఏ.సి.టి.ఓ గా ఎంపికైన అర్ల సాగర్ కు కలెక్టర్ అభినందనలు



**అక్షర వేదం ప్రతినిధి. పెద్దపల్లి, అక్టోబర్ 01:**
సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను ఇటీవలె గ్రూప్ 1 లో ఎంపిక అయిన, చిప్ప గణేష్, జూనియర్ అసిస్టెంట్ మర్యాదపూర్వకంగా కలిశారు సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1 ఫలితాలలో పెద్ద పల్లి జిల్లా గోదావరిఖని కు చెందిన చిప్పగణేష్ 410 వ ర్యాంక్ రావడంతో ఎంపిడిఓ గా ఎంపిక అయ్యారు. 2020 సంవత్సరంలో సివిల్ కానిస్టేబుల్ గా ఎంపికైన చిప్ప గణేష్ పని చేస్తూనే ఉన్నత ఉద్యోగం సాధించాలని కష్టపడి చదువుకున్నారు, 2024 లో విడుదలైన గ్రూప్ ఫోర్ పరీక్ష ఫలితాల్లో ఎంపికయ్యారు, నేడు గ్రూప్ 1 అధికారిగా ఎంపిడిఓ గా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని కలెక్టర్ తెలిపారు. కానిస్టేబుల్ నుంచి గ్రూప్ 1 అధికారి స్థాయికి ఎదిగిన చిప్ప గణేష్ ను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

# కోరుట్ల ఎమ్మెల్యేకు రైల్వే స్టేషన్ సమస్యలపై
# అఖిలపక్ష నేతల వి నతిపత్రం అందజేత


**అక్షర వేదం/కోరుట్ల అక్టోబర్ 1:**
కోరుట్ల రైల్వే స్టేషన్ అభివృద్ధి ప నులు వేగవంతం చేసి ప్రయాణి కుల సమస్యలను తక్షణమే పరి ష్కరించాలని కోరుతూ స్థానిక ఎ మ్మెల్యే డాక్టర్ కె.సంజయ్‌కుమార్‌కు అఖిలపక్ష రాజకీయ పార్టీ నే తలు బుధవారం వినతిపత్రం అం దజేశారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ గత తొమ్మిది సంవ త్సరాలుగా కోరుట్ల బస్ స్టేషన్ నుం డి నేరుగా కల్లూరు రైల్వే బ్రిడ్జి మా ర్గం ద్వారా రైల్వే స్టేషన్ చేరుకునే ర హదారి మూసివేయబడిన కారణం గా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఈ రహ దారిని ఐలాపూర్ రోడ్డు వరకు కొన సాగించి మళ్లీ ప్రారంభించాలన్నా రు.అలాగే రైల్వే స్టేషన్ వద్ద ప్రయాణికుల కోసం వాహనాల పార్కింగ్ స్థలాన్ని కేటాయించి ప్రాంగణం అ భివృద్ధి చేయాలని. స్టేషన్ ముందు భాగంలో రైల్వే నిర్మాణం కోసం ని ల్వ చేసిన కంకర కుప్పలను వెనుక భాగానికి తరలించాలని బల్లస్టు లోడింగ్ ట్రాక్‌ల నిర్మాణాన్ని కూడా వె నుక భాగంలో



చేయాలని సూచిం చారు.ప్రస్తుతం బొంబాయి, తిరుపతి, వరంగల్, విజయవాడ, నెల్లూ రు ,హైదరాబాద్ నగరాలకు వెళ్లే రై ళ్లు స్పెషల్ ట్రైన్లు కోరుట్ల స్టేషన్లో ఆగేలా రైల్వే అధికారులతో చర్చించి చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు పా ర్టీ నేతలు చెన్న విశ్వనాథం సమా జ్‌వాది పార్టీ రాష్ట్ర కార్యదర్శి మొ హమ్మద్ ముజాహిద్, ప్రజాసంఘా ల నేత పేట భాస్కర్ ,సుతారి రా ములు, ఎండి. ముక్రం, చింత భూ మేశ్వర్, కొంచెం శంకర్,ఎల్లా పోశా లు, బీ ఆర్ఎస్ నేతలు సయ్యద్ అన్వర్ ,భూపెల్లి నాగేష్, విద్యార్థి సంఘం నేత ఎండి. సమీర్, గోడికే కిషన్, రాజశేఖర్ తదితరులు పా ల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలి

**– జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



**అక్షర వేదం, మంచిర్యాల్,అక్టోబర్ 1**
2వ సాధారణ పంచాయతీ ఎన్నికలలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి తూ.చ. తప్పకుండా అమలు చేయాలని తెలిపారు. సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని 16 జెడ్ పి టి సి, 129 ఎం పి టి సి స్థానాలకు 2 విడతలలో, 306 సర్పంచ్, 2 వేల 680 వార్డు సభ్యుల స్థానాలకు 3 విడతలలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, నోడల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల సంబంధిత శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కొరకు మండల తహసిల్దార్లను నోడల్ అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారుల ఆధ్వర్యంలో మండల స్థాయిలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి నామినేషన్లు, ఫిర్యాదులు, సందేహాల సంబంధిత అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ మొదలైనప్పటి నుండి ఓట్లు లెక్కింపు పూర్తి జరిగి ఫలితాలు వెలువడే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, ప్రతి ఒక్కరూ నియమావళికి లోబడి ఉండాలని తెలిపారు. సభలు, సమావేశాల నిర్వహణ కొరకు ఆయా మండల తహసిల్దార్ నుండి తప్పనిసరిగా అనుమతి పొందాలని, ఇందు కొరకు 48 గంటల ముందుగా దరఖాస్తు చేసుకోవాలని, సంబంధిత వివరాలను ఖర్చుల పర్యవేక్షణ బృందానికి అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రతి అంశాన్ని లెక్కించడం జరుగుతుందని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఖర్చులను నిర్దేశిత పరిమితికి మించకుండా చూసుకోవాలని తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులకు అందుబాటులో ఉన్న ఎన్నికల గుర్తులను అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రచారానికి సంబంధించి రాజకీయ పార్టీలు, అభ్యర్థులు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అనుమతి పొందిన బహిరంగ సమావేశాలు, రోడ్డు షోల బద్ద లౌడ్ స్పీకర్లను ఉదయం 6 నుండి రాత్రి 10 గంటల మధ్య మాత్రమే ఉపయోగించాలని, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినట్లయితే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల అధికారులు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు జిల్లాలో ఎన్నికలు సజావుగా జరిగేందుకు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు నిరసన

**అక్షర వేదం/మంథని,అక్టోబర్ 1:**
మంథనిలో ప్రభుత్వ ఆస్పత్రి మాత శిశు కేంద్రంలో పనిచేస్తున్న కార్మికులకు గత ఆరు నెలలుగా వేతనాలు రావడం లేదని సీఐటీయూ ఆధ్వర్యంలో మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు బుధవారం రోజున నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.అనంతరం మంత్రి పిఏ ఆకుల చంద్రశేఖర్ కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ రెక్కాడితే గాని డొక్కాడని కార్మికులకు 6 నెలలుగా వేతనాలు ఇవ్వకుంటే వారి కుటుంబాలను ఎలా పోషించుకుంటారని అన్నారు. బతుకమ్మ పండగ పూట మహిళా కార్మికులూ పస్తులతో బతుకమ్మలను ఆడుకున్నారని కనీసం బతుకమ్మ దసరా పండగలను దృష్టిలో ఉంచుకోనైనా కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా కార్మిక కుటుంబాలను పస్తులుంచిన కాంట్రాక్టర్ పై మండిపడ్డారు. అదేవిధంగా సబ్ కాంట్రాక్టర్ కార్మికులను బలవంతంగా విధుల నుండి





తొలగిస్తున్నారని వేతనాలు అడిగిన కార్మికుల పట్ల బెదిరింపులకు పాల్పడుతూ అక్రమంగా తొలగిస్తున్నారని కార్మికులకు జీవో ప్రకారం వేతనాలు ఇవ్వకుండా జీతంలో సగం కోత విధిస్తున్నారని విమర్శించారు. కార్మికులకు ఇప్పుడే వేతనాలు ఎకౌంట్లో పడాలని అప్పటిదాకా ఇక్కడి నుండి వెళ్లే పరిస్థితి లేదని అన్నారు.స్పందించిన పిఏ మంత్రి తో ఫోన్ లో మాట్లాడి పరిస్థితిని తెలియజేయగా మంత్రి వెంటనే స్పందించి పెద్దపల్లి డిసిహెచ్ తో మాట్లాడి వెంటనే కార్మికుల అకౌంట్లో వేతనాలు వేయాలని వేతనాలు అందించడంలో నిర్లక్ష్యం చేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగయ్య కార్మికులు శ్రావణ్,భరత్ చంద్రయ్య,రమ దేవి,పూర్ణిమ,ఓదక్క మున్సిపాలిటీ కార్మికులు పాల్గొన్నారు..

# రాష్ట్ర ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

**– మంత్రి పొన్నం ప్రభాకర్**


**అక్షర వేదం/ హైదరాబాద్**
చెడు పై మంచి సాధించిన విజయంగా దసరా (విజయదశమి ) జరుపుకుంటారని రాష్ట్ర ప్రజలకు మంత్రి పొన్నం ప్రభాకర్ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అందరూ శమీ పూజ చేసి జమ్మి ఆకును బంగారంగా భావించి అలయ్ బలాయ్ తీసుకొని,



పెద్దల ఆశీర్వాదం తీసుకొని శుభసూచకంగా భావించే పాలపిట్ట ను దర్శించుకోవడం మన సంస్కృతి సంప్రదాయాల్లో భాగమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ విజయదశమి అందరూ కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో జరుపుకోవాలని మంచి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. ఈ విజయదశమి నుండి ప్రతి ఒక్కరి జీవితంలో మరిన్ని విజయాలు సాధించేలా ఆశీర్వాదం ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆ అమ్మవారిని ప్రార్థించారు.

# పేదల భరోసాగా – ముఖ్యమంత్రి సహాయనిధి

**అక్షర వేదం/ బృందావని కాలని , మరిపెడ:-అక్టోబర్ 1 .**



VEMULA SRINIVASULU, LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor, Dr.B.R.Ambedkar Telangana Secretariat Hyderabad.
Ph.No. 040-23450466
Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.10572/CMRF-LOC/2025, Dated:30-09-2025

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI Dr.RAM CHANDER NAIK JATOTH, Hon'ble MLA DORNAKAL - GOVT WHIP, dt.:23-09-2025

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of LINGALA NICHITHA, D/O RAVINDER, YERRAPAHAD NUTHANAKL MANDAL SURYAPET DISTRICT, SURYAPET to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.2,50,000/-(Rupees Two Lakh Fifty Thousand Only) to undergo CP STENTING.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

(Vemula Srinivasulu)

Copy to:
SRI Dr.RAM CHANDER NAIK JATOTH,
Hon'ble MLA DORNAKAL - GOVT WHIP
Copy to:
LINGALA NICHITHA,
D/O RAVINDER,
YERRAPAHAD NUTHANAKL MANDAL SURYAPET
DISTRICT, SURYAPET

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

పేద మరియు మధ్యతరగతి వర్గాలకు వైద్య సహాయం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిరంతర కృషి చేస్తోంది.
ఈ దిశగా, డోర్నకల్ నియోజకవర్గ ప్రభుత్వ విప్ & ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్ గారి ప్రత్యేక పర్యత్నాలతో, మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండలం బృందావన కాలనీ చెందిన లింగాల నిచిత వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ. 2,50,000 (రెండు లక్షల యాభై వేల రూపాయలు) మంజూరయ్యాయి.ఈ ఆర్థిక సహకారంతో బేబీ లింగాల నిచ్చిత హైదరాబాద్‌లోని నిజామ్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) ఆసుపత్రిలో హార్ట్ స్టంట్టింగ్ అవసరమైన చికిత్స పొందనున్నారు.పేదల సంక్షేమం కోసం ఈ పథకం నిరంతరంగా పనిచేస్తుండటం పట్ల, అలాగే సత్వర చర్యలు తీసుకుని సహాయం అందించిన డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రు నాయక్ కి ధన్యవాదాలు.మరియు స్థానిక లీడర్ పొద్దుటూరి మోహన్ ముందుండి లెటర్ ఇప్పించినందుకు వారికీ కూడా మా తరుపున మా కుటుంబ సభ్యుల తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాము
ఇట్లు.
లింగాల రవీందర్ గౌడ్

# గోరటి వెంకన్న కు మహబూబాబాద్ జిల్లా తరుపున శుభాకాంక్షలు.



**అక్షర వేదం/మహబూబాబాద్ జిల్లా :- అక్టోబర్ 1.**
డాక్టర్ బిఆర్అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 26 వ స్నాతకోత్సవం సందర్భంగా ఎమ్మెల్సీ గోరటి వెంకన్న తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నారు.

# జర్నలిస్టు నవీన్ నాయనమ్మ మృతి పట్ల జిల్లా అధ్యక్షులు సి.హెచ్ . శ్రీనివాస్ సంతాపం తెలియజేశారు.



**అక్షర వేదం/కురవి మండలం:- అక్టోబర్ 1 .**
కురవి మండలంలోని మొద్దుగలగూడెం గ్రామంలో జర్నలిస్ట్ నవీన్ నానమ్మ కూరపాటి లచ్చుమ్మ (80) మృతిచెందగా.., మోద్దుగలగూడెం లో మృతదేహం వద్ద నివాళులు అర్పించి, కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపిన టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, కురవి మండలఅధ్యక్షులు గుంటి సురేష్, సీనియర్ జర్నలిస్ట్ భరతపురపు వీరన్న తదితరులు...

# మానవత్వం చాటుకున్న మంత్రి శ్రీధర్ బాబు



**అక్షర వేదం/ హైదరాబాద్**
రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అపత్కాలంలో గొప్ప మానవత్వాన్ని చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ వ్యక్తికి సకాలంలో వైద్యం అందేలా చొరవ తీసుకుని నిండు ప్రాణాన్ని కాపాడారు. బుధవారం రాత్రి సుమారు 9 గంటలకు మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గంలో పలు కార్యక్రమాలు పాల్గొని ముగించుకుని కరీంనగర్‌కు తిరుగు పయనమయ్యారు. మార్గమధ్యలో పెద్దపల్లి శివారుల్లో ఓ ద్విచక్రవాహనదారుడు తీవ్ర రోడ్డు ప్రమాదానికి గురై, గాయాలతో పడి ఉండడాన్ని గమనించి వెంటనే స్పందించారు. వాహనాన్ని సమకూర్చి గాయపడిన వ్యక్తిని దగ్గర్లోని ఆసుపత్రికి తరలించారు. వైద్యులతో మాట్లాడి, క్షతగాత్రుడికి సకాలంలో అత్యవసర వైద్యం అందేలా ప్రత్యేక చొరవ తీసుకున్నారు.